విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 4 ఫిబ్రవరి 2024 8పేజీలు

పీఠాధిపతులు, మఠాధిపతుల ఆశీస్సులతో మరింత గొప్పగా ధర్మ ప్రచారం

- ధార్మిక సదస్సులో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : మఠాధిపతులు, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. తిరుమల ఆస్థాన మండపంలో శనివారం శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు వైభవంగా ప్రారం భమైంది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి ప్రారంభో పన్యాసం చేశారు.

2లో

ఉద్యోగుల వివరాలను అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం నందు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ ఓ.యన్. రాజశేఖర్ లతో కలసి సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్ని కలలో వివిధ విభాగాలలో విధులు నిర్వహించుటకు సిబ్బంది వివరాలకు సంబంధించి అన్ని శాఖల జిల్లా ఆదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7 కల్లా ప్రతి శాఖలో సి ఎఫ్ యం ఎస్ ద్వారా జీతాలు పొందే ప్రతి ఉద్యోగి పూర్తి డేటాను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు. జిల్లా ఖజానా కార్యాలయం నుండి ప్రతి కార్యాలయానికి 34 అంశాలతో కూడిన ప్రొఫార్మాలో హెచ్ఓ డి మొదలుకొని క్రింది స్థాయి సిబ్బంది వరకు ఉన్న ప్రతి ఉద్యోగి వివరాలను అందులో అప్లోడ్ చేయాలన్నారు. ఉద్యోగుల సొంత జిల్లా, నియోజకవర్గం, మండల వివరాలను, ఉద్యోగులు సిఎఫ్యంఎస్ నెంబర్, పే స్కేల్, బేసిక్ గతంలో ఎన్నికల్లో విధులు నిర్వహించి ఉంటే ఆ వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, ముందుగా ప్రభుత్వ ఉద్యోగస్తులు వివరాలు చివరిలో సిఎఫ్ ఎం ఎస్ ద్వారా జీతాలు పొందని వారి వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. సోమవారం నుండి శాఖల వారీగా జాబితాను జిల్లా కలెక్టరేట్ లోని ఎన్నికల విభాగంలో అప్లోడ్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్, డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు పద్మనాభం, తులసి, గంగాభవాని, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిని డాక్టర్ రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అరుణ, డిపిఓ లక్ష్మి, జిల్లా వ్యవసాయ, పశు సంవ ర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, డాక్టర్ ప్రభాకర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, బీసీ, మైనార్టీ, గిరిజనసంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష, చిన్నారెడ్డి, మూర్తి, జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మజ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన ఆధునిక వైద్యసేవలు అందించేలా

ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసు పత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియామకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వారి సేవలు ప్రజలకు ఎంతో ముఖ్య మని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక రుయా ఆస్పత్రి నందు ఏర్పాటు చేసిన వైద్య శాఖ సమీక్ష సమావేశంలో వివిధ ఆసు పత్రుల హెచ్ఓడిలు, వివిధ విభాగాల అధిప తులు పాల్గొనగా జిల్లా కలెక్టర్ సంబంధిత విభాగాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం, కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభు త్వ ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు కల్పించి, వైద్య సిబ్బంది నియామకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఆ దిశలో మన ఆసుపత్రులు మంచి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించేలా ఉండాలని సూచించారు. వైద్యం కొరకు వచ్చే పేద ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు వారి సంతృప్తి మేరకు అందించాలి అని సూచించారు. టెంపుల్ సిటీ అయిన తిరుపతి జిల్లాలో ఆసుపత్రులకు వైద్యం కొరకు వచ్చే రోగులకు మంచి వాతావరణం, ట్రీట్మెంట్ ఉండేలా ఆసుపత్రులు ఉండాలి అని అన్నా రు. ఆరోగ్యశ్రీ సేవలు పేద ప్రజలకు ఒక గొప్ప వరం అని సర్జరీలు, చికిత్సలు అవసరమైన పేద ప్రజ లకు వైద్యం అందించి వారి ప్రా ణాలు కాపాడాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

2లో

పేద ప్రజలందరికీ సొంత ఇళ్ళు ఉండాలి

జగనన్న కాలనీ ఎం. కొత్తపల్లి లేఅవుట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - చంద్రగిరి : పేద ప్రజలకు అందరికీ సొంత ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా ఎం.కొత్తపల్లి లేఅవుట్ నందు జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ తనిఖీ చేసి రోజువారీగా సమీక్షతో ప్రణాళికా బద్ధంగా స్టేజి వారీగా ఇళ్ళ నిర్మాణంలో పురోగతి ఉండాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎం.కొత్తప్లలి లేఅవుట్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

2

ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

--- 41 బైకులు స్వాధీనం ---

విశాలాంధ్ర - రేణిగుంట : ద్విచక్ర వాహన దొంగల ముఠాను అరెస్ట్ చేసిన రేణి గుంట పోలీసులు. తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర్ రెడ్డి రేణి గుంట అర్బన్ పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో

2

కార్మికులను కష్టాలు పాలు చేస్తున్న

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : గత మూడు సంవత్సరాలుగా 549 జీవో ప్రకారం 16 వేల రూపాయలు కార్మికులకు జీతాలుగా చెల్లించాల్సి ఉండగా 9000 నుండి 10700 రూ చెల్లిస్తూ కార్మికులను నిలువునా దోపిడీ చేస్తున్న ఏవన్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా గారికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్ లు కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా వారు కలెక్టర్ దృష్టికి జీవో కాపీలను కార్మికులకు అకౌంట్లో వేస్తున్న బ్యాంక్ బ్యాలెన్స్ షీట్లను గతంలో సూపర్డెంట్ గారికి ఇచ్చినటువంటి వినతి పత్రాలన్నింటినీ కలెక్టర్‌కి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ కచ్చితంగా సమావేశం ఉంది సమావేశంలో చర్చిస్తాను కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీతాలు ఇమ్మని అడిగిన కార్మికులపై దాడులు చేస్తూ ఘర్షణ వాతావరణం తీసుకువస్తున్నారని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారని సూపర్వైజర్లు, సూపర్వైజర్లుగా కాకుండా రౌడీలా వ్యవహరిస్తున్నారని జీతాలు అడిగిన కార్మికులపై దాడులు చేస్తున్నారని కార్మికుల జీతాలలో పిఎఫ్ డబ్బులు 1920 రూపాయలు పట్టుకుంటూ వారి అకౌంట్లో జమ చేయకుండా ఒక్కొక్క కార్మికులు వద్ద నుండి దాదాపుగా నాలుగు వేల రూపాయలు నెలకు చెల్లించాలని అలా చెల్లించడం లేదని సూపర్డెంట్ గారికి వినతి పత్రం నాలుగు నెలల క్రితం ఇవ్వడం జరిగిందని అప్పటినుండి కాంట్రాక్టర్ కార్మికులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని దీనిపై సూపర్డెంట్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో శ్రీహరి సార్ కూడా ఉండడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు రైల్వే బాల మహేంద్ర ఎల్ కె నాయుడు తదితరులు పాల్గొన్నారు .

మరింత గొప్పగా ధర్మ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి) భారతదేశం పవిత్రభూమి అని, ఇక్కడే వేదాలు ఆవిర్భవించాయని, సాక్షాత్తు విష్ణుమూర్తి వారు శ్రీరామ, శ్రీకృష్ణ రూపాల్లో అవతరించారని చెప్పారు. ఈ దేశంలోనే ధర్మాచరణకు దిక్సూచిగా తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు స్వయంభు వుగా అవతరించారని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో అనేక ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని వివరించారు. హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా పీఠాధిపతులు, స్వామీజీలు, భావసారూప్యం గల ఇతర హిందూ మత సంస్థల నిర్వాహకుల నుండి సముచితమైన సూచన లను, సలహాలను స్వీకరిస్తామన్నారు. తాను తొలిసారి ఛైర్మన్ గా ఉన్న సమయంలో రెండు సార్లు ధార్మిక సదస్సులు నిర్వహించి పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలు, సలహాలను స్వీకరించి దళిత గోవిందం, మత్స్య గోవిందం, గిరిజన గోవిందం లాంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామని చెప్పారు. స్వామివారికి సంకీర్తనల సేవ అందించిన శ్రీ అన్నమాచార్యులు, శ్రీ పురందరదాసు, శ్రీ కనకదాసు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ పేర్లతో ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామీజీల సూచనలతోనే ఎస్వీబీసీ ఛానల్ ఏర్పాటు చేసి ధర్మ ప్రచారానికి కొత్త అధ్యాయం ప్రారంభించామని గుర్తు చేశారు. వేద పరిరక్షణ కోసం వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని చిత్త శుద్ధితో ప్రజలకు చేరువ చేస్తున్న టీటీడీపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందని కరుణాకర రెడ్డి స్వామీజీలకు విన్నవించారు. మీ ఆశీస్సులతో, సలహాలు, సూచనలను శాసనంగా భావించి టీటీడీ ధర్మ ప్రచారానికి పునరంకితం అవుతుందని ఆయన స్వామీజీలకు విన్నవించారు. తమ వైపు నుంచి ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే తగిన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు సోమవారం ముగియనుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరయ్యారు.

పేద ప్రజలందరికీ సొంత ఇళ్ళు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ లో తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పేదలకు మంజూరు అయిన 5924 ఇళ్లలో ఆప్షన్ 3 కింద చేపట్టిన 4786 గృహాల్లో పురోగతిలో ఉన్న మిద్దె స్థాయి, పైకప్పు స్థాయి లో ఉన్న 1036 గృహాలను త్వరిత గతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ఏర్పాటు పెండింగ్ వాటిని పూర్తి చేసేలా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన లబ్ధిదారులకు పొదుపు సంఘాల నుండి రుణాలు అందేలా సమన్వయం చేయాలని సూచించారు. పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వారి ఇంటి వద్ద జియో ట్యాగింగ్ ఫోటో దిగి యాప్ తో అనుసంధానం అయ్యేలా సంబంధిత పంచాయతీ అధికారులు వాలంటీర్ల ద్వారా మొబిలైజ్ చేయాలని, ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. లేఅవుట్ లోని సిమెంట్ ఇటుకల యూనిట్, కంకర యూనిట్ లను పరిశీలించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, సంబంధిత సచివాలయం సిబ్బంది పూర్తి స్థాయిలో బాధ్యతగా ఈ కార్యక్రమ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు, తిరుపతి నగర పాలక సంస్థ ఉప కమిషనర్ అమరయ్య, హౌసింగ్ డి ఈ లు మోహన్, శ్రీనివాస్,ఆర్‌డబ్ల్యుఎస్,ఎలక్ట్రిసిటీ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) పై విధంగా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోరీలకు పాల్ప డుతున్న ముగ్గురు దొంగలను రేణిగుంట పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. రేణిగుంట, తిరుపతి రైల్వే స్టేషన్ పరిసరాలు, అలిపిరి పార్కింగ్, కోడూరు పట్టణం ప్రాంతాలలో వాహనాలు మాయంపై ఫిర్యాదులు పెరుగు తుండడంతో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని, అందులో భాగంగా రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో వేణుగోపాలపురం క్రాస్ వద్ద వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న కలిశెట్టి సుబ్రహ్మణ్యం, గిద్దలూరు సుబ్రహ్మణ్యం, సయ్యద్ అబ్దుల్ కరీం లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. విచారణలో వారు ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు వెల్లడించడంతో వారి నుంచి 41 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ ఐడి పార్టీకి చెందిన కానిస్టేబుళ్లు సోమశేఖర్, సూర్యనారాయణ, భాషావాలి, మణి ప్రత్యేక టీం గా ఏర్పడి దొంగలను పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించారన్నారు. ఐడి పార్టీ టీంను ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి, రేణిగుంట డిఎస్పి భవ్య శ్రీ, సిఐలు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)లక్ష్యంగా పనితీరు ఉండా లని కోరారు. సమావేశానికి ముందు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ, క్యాజు వాల్టీ, ఐసియూ, స్పెషాలిటీ వార్డులు, వివిధ విభాగాలను, వాటిలో టాయిలెట్స్ శుభ్రతను పరిశీలించి శానిటేషన్ మెరుగుపడాలి అని సూచిం చారు. రుయా ఆస్పత్రిలోని ప్రభుత్వ సీ.టీ స్కాన్ విభాగాన్ని పరిశీలించారు. రోజుకు సరాసరి స్కానింగ్ కు వస్తున్న వివరాలు పరిశీలించారు. నవజాత శిశువుల విభాగం అక్కడ అందుతున్న సేవలు పరిశీలి ంచారు. రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ కు వివరిస్తూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాలు నెలకు సుమారు వెయ్యి జరుగుతున్నాయని ఇది రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు జరిగే ఆసుపత్రుల్లో రెండవది అని అన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ మరియు టీబీసీడి యూనిట్ నిర్మాణం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, ఎమర్జెన్సీ విభాగాలు 24-7 అందుబాటులో ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, స్విమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థసారథి, స్విమ్స్ సూపరింటెండెంట్ రామ్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి ఈ ఎస్ ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి జగనన్న లక్ష్యం: కిలివేటి

విశాలాంధ్ర – పెళ్లకూరు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు వైయస్సార్ ఆసరా పథకం నాలుగో విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిలివేటి సంజీవయ్య మరియు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడు తూ లక్ష్యంగా చేసుకొని వారి యొక్క స్థితిగతులు మెరుగు పడటానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ఏ ఒక్క పార్టీకి సంబంధం లేకుండా అందరికీ అర్హులకు పథకాలు అందే విధంగా చేపట్టి ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రామిరెడ్డి తెలియజేశారు. సంజీవయ్య మాట్లా డుతూ అన్ని పథకాలు స్త్రీలకే దక్కుతుందని స్త్రీల అభివృద్ధి కుటుంబ అభివృద్ధిని జగన్ మోహన్ రెడ్డి అన్ని పథకాలు స్త్రీలకి అభివృద్ధి బాటలో నడిపించిన స్త్రీల ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజే శారు. పొదుపు మహిళలు కుటుంబ పోషణకు మరియు పిల్లల విద్య అర్హతలకు స్త్రీల యొక్క నడవడక వల్లనే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని అందువల్ల స్త్రీలకు జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి, కే సురేష్ బాబు, జడ్పిటిసి ప్రిస్కిలా, వైస్ ఎంపీపీ సుధారాణి, ఒబ్బు వెంకటరత్నం, రఘు నాయుడు, మధు రెడ్డి, కుమారస్వామి, వీర కుమార్, అట్ల కృష్ణయ్య, ఏపిఎం మునిరాజా, అధికారులు పాల్గొనడం జరిగింది.

టిడుకో ఇండ్లను పరిశీలించిన టిడిపి మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర -పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలందరికీ ఇల్లు నినాదంతో నిర్మించి లబ్ధిదారులకు ఇచ్చిన టిడుకో ఇండ్లను శనివారం రోజున రాజంపేట పార్లమెంట్ టిడిపి మైనార్టీ ఉపాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు ఇచ్చారు గాని ఆ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించలేదన్నారు ఏ ఇంటిలో కూడా విద్యుత్ నీళ్ల సౌకర్యం లేవన్నారు అదేవిధంగా ఆ ప్రాంతంలో రోడ్లు మురుగునీటి కాలువలు లేవన్నారు ప్రజలకు ఇండ్లు అప్పు చెప్పిన నాటికి అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా పేదల నివాసం ఉండే ప్రాంతమని వివక్ష చూపుతూ ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు అన్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి టిడుకొ ఇండ్ల ప్రాంతాల్లో ప్రజలు కావల్సిన అన్ని వసతులు కల్పించాలని టిడిపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

అనుపల్లి పంచాయతీలో రెండవ రోజు పర్యటించిన "పులివర్తి వినీల్"

విశాలాంధ్ర- రామచంద్రాపురం : మండలంలోని అనుప్పల్లి పంచాయతీ లో మాజీ ఎంపిపి బిందుమాధవి ఆధ్వర్యంలో శనివారం రెండవ రోజు మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని ,బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది ముందుగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ కు టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు పంచాయతీ లో అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి సాధారంగా ఆహ్వానం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం వినీల్ ప్రతి గడప గడప కెళ్ళి పలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ముందుగా ప్రజా సమస్యా సేకరిస్తూ. భరోసా కల్పించి... ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ మహిళా నేత మృతికి సంతాపం

విశాలాంధ్ర–తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాశి తాతయ్య తల్లి కాశి అలివేలమ్మ మృతికి ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం సంతాపం తెలియ చేశారు. అలివేలమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి బాధాకరమన్నారు. అదేవిధంగా ఆమె కుమారుడు తాతయ్యను ఓదార్చారు. వారి కుటుంబానికి తెలుగుదే శం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాసరం భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, బీసీ సెల్ నాయకులు సురేంద్ర యాదవ్, యూనిట్ ఇంచార్జ్ మునిరాజా, ఎస్సీ సెల్ నాయకులు వెంకటయ్య, గురునాథం తదితరులు పాల్గొన్నారు. కాగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా అలివేలమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మంద సీతాపతికి మండల వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి

విశాలాంధ్ర – సదుం : సదుం మండలం వైస్సార్సీపీ యస్సి సెల్ అధ్యక్షుడిగా చింతల వారి పల్లి పంచాయతీ కలిగిరి వాండ్ల పల్లెకు చెందిన మంద సీతాపతి నియమితులయ్యారు. శనివారం ఆయన తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి చేతులు మీదుగా ఎర్రాతి వారి పల్లెలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ఆయనను అభినందించారు. అనంతరం సదుం మండలం కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఆయన ఊటుపల్లి సచివాలయం కన్వీనర్ గా పలు గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు సాధిస్తూ వున్నారు. మంచి పోరాట పటిమ స్ఫూర్తి తో కష్టపడి వైస్సార్సీపీ శ్రేణులను చైతన్యం చేయుచున్నారు. అదే విధంగా ఆయన పెద్దిరెడ్డి కుటుంబానికి విధేయుడిగా ఉన్నారు.మంద సీతాపతి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు మండల పదవి అప్పగించారు. తనపై నమ్మకం తో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి, రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డికి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డికి , రాష్ట్ర వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి కి , మరియు జడ్పిటీసీ సోమశేఖర్ రెడ్డి కిఎంపీపీ యల్లప్పకు వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడువై. వెంకటస్వామి కి ,కార్యదర్శి చిన్నరాయుడు, తాత మల్లయ్య, రత్నాకిషోర్ ,డిష్ సూరికలు కృతజ్ఞతలు తెలిపారు. సదుం మండల యస్సి కమిటీ మెంబర్లు మాధవయ్య, రాంబాబు ,రామచంద్రయ్య, మధన, శ్రీనివాసులు, గంగరాజు , దాదాపు 22 మంది కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. తామంతా కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపి మిథున్ రెడ్డి ల కుమంచి మెజారిటీ తెప్పించాలని , జిల్లా మండల స్థాయి నాయకులు అహర్నిశలు కష్టపడి శ్రమిస్తామనిచెప్పారు. ఇందు మూలంగా అందరు సహాయ సహకారాలు తీసుకొని పెద్దలు ఇచ్చిన ఈ పదవికి గుర్తింపు తెస్తామని చెప్పారు.

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మైనార్టీ వినాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్ర మంలో భాగంగా ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని హనుమంతరాయ దిన్నె శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయం నుండి ఆదివారం ప్రారంభం కావడం జరుగు తుందని ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొనడం జరుగుతుందని సామాజికవేత్త టిడిపి మైనార్టీ యువ నాయకులు సుహేల్ భాష పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లోకి టిడిపిని తీసుకుని వెళ్లే విధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నేతలు ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నామన్నారు.

మీరు నాకోసం గంట కేటాయిస్తే

ఐదేళ్లు మీకోసం బాధ్యతగా పనిచేస్తా

ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక యస్.వి ఆటోనగర్ కార్మిక అసోసియేషన్ వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఐదేళ్ల క్రితం మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సమస్యను తీర్చడంతో సంతోషంగా ఉంది. ఈ ఐదేళ్లు మీకు అండగా ఉన్నాం. వచ్చే ఐదేళ్లు కూడా అండగా ఉండాలంటే ఎన్నికల్లో మీరు నాకు మద్దతు ఇవ్వాలి. తిరుపతిలో రోడ్లు వేద్దాం అనుకున్నప్పుడు నీకు నువ్వే రాజకీయ సమాధి కట్టుకుంటున్నావ్ అని అందరూ నవ్వుకున్నారు. కానీ పట్టు వదలని విక్రమార్కుడిలా 18 మాస్టర్ ప్లాన్ రోడ్స్ వేసి అందరి నోళ్లు మూయించా. ఇప్పుడు ప్రతి తిరుపతి పౌరుడు గౌరవించేలా మన తిరుపతిని అభివృద్ధి చేశామని గర్వంగా చెబుతున్నాను. కేవలం ఆటో నగర్‌లోనే ఎన్ని ఇంటర్నల్ సీసీ రోడ్లు వేశామో అందరికి తెలుసు. మరో 15 రోజుల్లో 100 అడుగుల రోడ్డుని తీసుకొచ్చి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం. ఇదే కాకుండా భవిష్యత్‌లో కంపెనీలు తీసుకొస్తా. అలాగే 4వేల సీసీ కెమెరాలతో క్రైమ్ ఫ్రీ సిటీగా తీర్చిదిదేందుకు కృషి చేస్తా అని మాట ఇస్తున్నాను. రాబోయే ఎన్నికల్లో మీరు నాకోసం గంట కేటాయిస్తే.. మీకోసం వచ్చే ఐదేళ్లు బాధ్యతగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను.

మస్టర్ పాయింట్లలో అటెండెన్స్ పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9, 33 వార్డుల్లో శనివారం ఉదయం ఐదు గంటల నుండి మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం ఉదయం 5 గంటల నుండి నగరంలోని 9, 33 వార్డుల మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను కమిషనర్ పరిశీలించడం జరిగింది. అదేవిధంగా రైల్వే స్టేషన్ ఏరియా, బండ్ల వీదిల్లో పరిశీలిస్తూ చెత్తను సేకరించే ప్రదేశాల్లోనూ, ఓపెన్ కాలువల వద్ద బ్లీచింగ్ చల్లుతూ వుండాలని ఆదేశాలు జారీ చేసారు. గ్రూపు థియేటర్ ఏరియా, బస్టాండ్ ఏరియాల్లో ప్రవహిస్తూన్న పెద్ద కాలువలను శుభ్రపర్చేందుకు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పారిశుధ్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసి బస్టాండ్లో వున్న పింక్ టాయిలెట్స్ ని పరిశీలిస్తూ నిత్యం పరిశుభ్రంగా వుండేలా పర్యవేక్షణ వుండాలన్నారు. అక్కారంపల్లె వద్దనున్న చెత్త సేకరణ శుద్ధి చేయు ప్లాంట్ ను పరిశీలిస్తూ పూర్తి స్థాయిలో తడి, పొడి చెత్తలను వేరు చేసి తూకివాకం ప్లాంట్ కి తరలించాలని కమిషనర్ అదితి సింగ్ సూచించారు. వినాయకసాగర్ ను పరిశీలిస్తున్నప్పుడు అక్కడున్న కొంతమంది వాకర్స్ వచ్చి టాయిలెట్స్ ఏర్పాటు చేయించాలని, ముఖ్యంగా త్రాగునీరు ఏర్పాటు చేయించండని కమిషనర్ కు తెలియజేయగా త్వరలో ఏర్పాటు చేయిస్తామని కమిషనర్ అదితి సింగ్ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతూ తిరుపతి నగరంలో పారిశుధ్య నిర్వహణ చక్కగా వుండాలని, అవసరమైన వాహనాలు, సదుపాయాలు కల్పిస్తామని, ఎక్కడగాని నిర్లక్ష్యం వహించరాదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి పాల్గొన్నారు.

పదిలో మనం పట్టు సాధించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మనం పట్టు సాధించాలన్న సంకల్పంతో పదవ తరగతి పరీక్షలకు సిద్ధపడాలని ఉపాధ్యాయులు ఇంటింటా పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం రాత్రి వేళల్లో విద్యార్థుల ఇంటి వద్దకు ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు.మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా మార్చి 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇందులో బాగంగా రాత్రి వేళల్లో విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి వారి సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలిపి చదివిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన పరీక్షలలోని మార్కుల వివరాలను తల్లిదండ్రులకు తెలుపుతున్నారు. తాజాగా జరిగిన నిర్మాణాత్మక మదింపు పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని రోజు నిర్వహిస్తున్న పరీక్షల మార్కులను తల్లిదండ్రులకు వివరించారు. ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు నాదెండ్ల మురళి లు కలిసి కల్లివెట్టు పాఠశాల పరిధిలో గల కురుంజలం, తలారివెట్టు, కల్లివెట్టు గ్రామాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి పాఠశాలలో ఉపాధ్యా యులు చెప్పిన పాఠ్యాంశాలు, ఇంటివద్ద చదువుతున్నారా లేదా వివరాలు తెలుసుకుంటూ పరీక్షలు దగ్గర పడుతుండటంతో ఇంట్లో పిల్లలు చదువుకునే వాతావరణం కల్పించాలని, ఈ నలబై రోజులు టీవీలకు,సెల్ ఫోన్, వంటి వాటికి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ ఏడాది జరుగు పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులతో పాటు ప్రతి రోజూ పిల్లలకు సంబంధిత సబ్జెక్టులలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ తెలిపారు.

ఆధిపత్య కులాలు బీసీలను అనిచేస్తున్నాయి: వెంగళరావు

బీసీలకు సీట్లివ్వకపోతే నోటాకు ఓటేస్తాం:రామచంద్రయ్య

విశాలాంధ్ర - తిరుపతి : దశాబ్దాలుగా స్వతంత్ర భారతదేశంలో సమాజ నిర్మాణానికి ఉపయోగపడిన బీసీ కులాలను ఆధిపత్య కులాలు అణిచివేస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం గతేడాది డిసెంబర్ 7న ఇచ్ఛాపురం నుండి మరో స్వాతంత్ర పోరాట రథయాత్రను ప్రారంభించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 99 నియోజకవర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ 100 నియోజకవర్గ తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగింపు చేస్తున్నామన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలను బీసీలకు ఇవ్వాలని, లేనిపక్షంలో పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలతో ప్రజలకు బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 90 అసెంబ్లీ స్థానాలు, 13 పార్లమెంటు స్థానాలు, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్ల కేటాయింపు ఇలా పలు డిమాండ్ల సాధన కోసం ఆదివారం ఇందిరా మైదానం వేదికగా ప్రజా సింహ గర్జన సభను నిర్వహిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ సభకు బీదా మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నారని, పెద్ద ఎత్తున బీసీ సామాజికవర్గ ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నేడు బీసీల్లోని వృత్తి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని, 139 బీసీ కులాలు అల్పసంఖ్యాక కులాల చేతిలో అభివృద్ధికి నోచుకోక వెనక్కు నెట్టబడుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల నుండి యావత్తు బీసీ సామాజిక వర్గ ప్రజలను ఒక తాటిపై తీసుకువచ్చి బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతున్నామన్నారు. బీసీలకు తగినన్ని సీట్లు ఇవ్వకపోతే గర్జన సభలో తీర్మానం చేసి బీసీలందరం నోటాకు ఓటు వేస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. దాదాపు పదివేల మందితో జరిగే ఈ సింహగర్జన సభ ద్వారా రాజకీయ పార్టీలు ఇప్పటికైనా కళ్ళు తెరచి బీసీ సామాజిక వర్గానికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నూకానమ్మ, అశోక్ సామ్రాట్ యాదవ్, ఆనంద్ యాదవ్, జయరాం యాదవ్, జగన్నాథం, మాసూమ్, రఫీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి చేతుల మీదుగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లివర్ సమస్యతో బాధపడుతున్న పాకాల మండలం దామల చెరువుకు చెందిన అహ్మద్ బాషా భార్య రజియాకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఆపత్కాలంలో.. అత్యవసర పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తం రావడం పట్ల సీఎం జగన్ కు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం తుమ్మలగుంటలోని తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది.అహ్మద్ బాషా కు అత్యవసర వైద్యసేవలు అందించాలని వైద్యులు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగమన్నారు. రోగనిరోధక శక్తి, జీవక్రియ, పోషకాల సరఫరా, నిల్వ చేయటంలో లివర్ ప్రధాన భూమిక పోషిస్తుందని మోహిత్ రెడ్డి అన్నారు. లివర్ ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరమని సూచించారు. లివర్ సమస్యతో బాధపడుతున్న అహ్మద్ బాషా కుటుంబం అతని సంపాదనపై ఆధారపడి జీవిస్తుందని గుర్తు చేశారు.అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని, మెరుగైన ఆరోగ్యం కోసం చెడు అలవాట్లను దూరం చేసుకోవాలని కోరారు.

ఎలుకల నివారణపై అవగాహన

- ఏవో భారతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- వ్యవసాయంలో నష్టం కలిగిస్తున్న ఎలుకలు ఇలాంటి పద్ధతిలో ఏలుకులను నివారించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి భారతి రైతులకు శనివారం అవగాహన కల్పించారు. మండలంలోని గోవిందప్ప నాయుడు కండ్రిగ తదితర గ్రామాలలో రైతులకు ఏలుకు నివారణ పద్ధతులపై శాస్త్రీయ పద్ధతులు సూచనలు సలహాలు అందించారు. ఎలుకలు వలన రైతులు భారీ మొత్తంలో పంటను నష్టపోతున్నారు. వ్యవసాయదారులు తమ పంటపొలాలను, పంటను ఎలుకల నుంచి కాపాడుకునే కొన్ని రకాల చిట్కాలు, విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.ప్రతి జీవి సాధారణంగా కొరుకునే విషయాలు ఆశ్రయం, ఆహారం, నీరు వంటివి ఉంటాయి. ఎలుకలు కూడా పంట పొలాల్లోకి చేరుతాయి. ఎందుకంటే అక్కడ వాటికి సరిపడంతా నీరు, పంట నుంచి ఆహారం, అక్కడి పొలాల్లో బొరియలు చేసుకుని ఆవాసాన్ని ఏర్పాటు చేసుకుంటాయి. సరైన సమయంలో రైతుల జాగ్రత్తలు తీసుకోకపోతే పునరుత్పత్తితో వాటి సంఖ్యను పెంచుకునీ, రైతులకు మరింత తీవ్ర నష్టాన్ని ఎలుకలు కలిగిస్తాయన్నారు. ఎలుకలు పంటపొలం గట్ల వెంబడి ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఉంటాయి. అలాగే, వ్యవసాయ పొలాల్లో మైదానం, పుట్టలు ఉన్న ప్రాంతాల్లోనూ ఎలుకలు నివాసముంటాయి. వ్యవసాయ పొలంలో ఎక్కడైన బొరియలు, చిన్న చిన్న గొయ్యిలు కనిపిస్తే అక్కడ ఎలుకలు ఉన్నట్టు గుర్తించాలి. అలాంటప్పుడు వాటిల్లోకి పొగపెట్టి దూరం చేయవచ్చు. ఇలా చేయడం వల్ల ఎలుకలు బొరియల లోపలే చనిపోతాయి. లేదా విషపు బిళ్లల తో సామూహిక ఎలుకల నివారణకు మందులు పెట్టి వాటిని దూరం చేయవచ్చని సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం శివనాథపురంలో గల అమ్మ ఆశ్రమంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు శ్రీకాళహస్తి న్యాయస్థానం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వృద్ధులకు సంబంధించిన పెన్షన్లు, ఉచిత న్యాయంతో పాటు తదితర అంశాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గరికపాటి రమేష్ బాబు, గుమ్మళ్ల రాజేశ్వ రరావు,అరుణ్, శ్రీరామ్, యాసిన్, అమ్మ వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు భూలక్ష్మి పాల్గొన్నారు.

మల్లం పద్మజ మోహన్‌రెడ్డిల సేవలు అనిర్వచనీయం

నేటితో ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - చంద్రగిరి: పుట్టి పెరిగింది చంద్రగిరి మండలం తొండవాడ గ్రామం డాక్టర్ గా స్థిరపడింది అమెరికాలో అయినప్పటికీ కన్నతల్లి సొంత గ్రామాన్ని మరవకూడదనే ధ్యేయంతో తన స్వగ్రామం తొండవాడలో ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేసి వచ్చిన వారికి భోజన సౌకర్యం కల్పించి సుమారు 20 లక్షల రూపాయలు వెచ్చించటం సమాజానికే వారు ఆదర్శంగా నిలిచారని గ్రామ పెద్దలు కొనియాడారు. ఇలాంటి సంఘ సేవకుడు మా తొండవాడ గ్రామంలో పుట్టటం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. జనవరి 26 నుండి శనివారం వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి శనివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శంకర్ నేత్రాలయ చెన్నై సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో కంటి ఆపరేషన్ చేసుకున్న వారందరికీ అందుకు అవసరమైన వైద్య పరికరాలను అందించారు. ఒక్క తొండవాడ నుండే కాకుండా మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో రోజుకి ఒక గ్రామం లేదా రెండు గ్రామాల చొప్పున కంటి రోగుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి అక్కడే ఆపరేషన్ చేయటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ పద్మ మోహన్ రెడ్డి మల్లం దంపతులను గ్రామస్తులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి నిర్విఘ్నంగా కొనసాగేందుకు చొరవ చూపిన గ్రామ సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, నిరశింగాపురం సింగిల్ విండో అధ్యక్షులు మల్లం చంద్రమౌళి రెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ సందర్భంగా తమ వంతు కృషి చేసిన వారికి డాక్టర్ పద్మమోహన్ రెడ్డి మల్లం చిరు కానుకలను బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలోమూర్తి,గిరిధర్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,సిద్ధారెడ్డి,గ్రామస్తులు,లబ్ధిదారులుపాల్గొన్నారు

అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తాసిల్దార్లకు

ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలి

తహశీల్దార్ రమణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం : రెవిన్యూ సిబ్బంది

విశాలాంధ్ర - చంద్రగిరి: అధిక భూ వివాదాలకు ఉన్న మండలాల తాసిల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలని తాసిల్దార్ రమణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. చంద్రగిరి లో రెవెన్యూ సిబ్బంది రమణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేశారు. హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగి పైన విధి ఆటంకములు, దాడులు కు సంబంధించి, దోషులపైన చర్యలు తీసుకొనుటకు కఠినమైన చట్టం తీసుకురావాలన్నారు. రమణయ్య, తహశీల్దార్ దారుణ హత్యకు నిరసనగా శనివారం ఉద్యోగులందరు నల్ల బాడ్జెస్ ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సులోచనమ్మ, వీఆర్వోలు, ఎమ్మార్వో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు పెండ్లి కానుకలో

జగన్ ప్రభుత్వం మొండి చేయి

విశాలాంధ్ర – చంద్రగిరి: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందిస్తున్నామని డప్పు వాయించుకొనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రతిభావంతుల కు పెండ్లి కానుకలు మొండి చెయ్యి చూపించారని పెరుమాళపల్లికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రత్యేక ప్రతిభావంతుడైన జీవన కుమార్‌రెడ్డి ఆరోపించారు. మూడున్నర సంవత్సరాలుగా విక లాంగులకు పెళ్లి కానుకలు అందించక ప్రస్తుతం ప్రత్యేక ప్రతిభా వంతులకు పెళ్ళికానుక అందిస్తామని అయితే వారు పదవ తరగతి వరకు చదువుకుని ఉండాలని షరతు విధించింది వారికి తీవ్ర అన్యా యం చేయటం సమంజసం కాదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించి ఉపాధి కల్పించారని ప్రస్తుతం పేరుకే కార్పొరేషన్లు కనీసం కార్పొరేషన్ చైర్మన్ లకు కుర్చీలు కూడా లేవని ఎద్దేవా వేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచకాలు భూకబ్జాలు అన్యాయాన్ని నిలదీసిన వారిపై కేసులు పెట్టడం తప్ప రాష్ట్ర అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోక గాలికొదిలేసారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెంది యువతకు ఉపాధి రావాలన్నా అన్ని వర్గాలవారు సముచితంగా ఎదగాలన్నా సమర్థవంత పాలన అందించే ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించి నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అలాగే చంద్రగి రిలో పులి వర్తి నాని ఎమ్మెల్యేగా గెలవా లంటూ తనకు అంగవైకల్యం ఉన్నప్పటికీ ఇటీవల శ్రీవారి మెట్టు ద్వారా నడిచి వెళ్ళుకుంటూ శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నానని తెలిపారు. ప్రత్యేక ప్రతిభావం తులకు న్యాయం జరగాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మవుతుందని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ కు ఓటేసి పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త ఓ సైనికుని వలె పోరాడాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞాన కలిగి ఉండాలి

---- సమగ్ర శిక్ష సిఎంఓ సురేష్ ----

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : విద్యా ప్రమాణాలు అభివృద్ధి చెందడంలో భాగంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష సిఎంఓ సురేష్ పేర్కొన్నారు. మండలంలోని బీఎన్ కండ్రిగ, పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా అధికారి సురేష్ బైజూస్ ట్యాబ్ వినియోగం విద్యార్థులు పరిజ్ఞానంపై ముఖా ముఖి గా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు ఇచ్చామని, వాటిని నిర్వహించే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని కోరారు. సాంకేతికతతో నడిచే బోధనా ఫలాలను యువకులకు అందించడానికి ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండాల్సిన అవసరాన్ని విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ఆన్ లైన్ సాయంకేతికత తో కలపడం ద్వారా బైజూస్ ఉపయోగం లక్షలాదిమంది విద్యార్థులకు న్యాయమైన మించిన అందించి ఆకర్షణీయమైన వీడియో పాఠాలు అలవర్ చూడడానికి దోహదపడు తుంద న్నారు.ఉపాధ్యాయులు తమ బోధనలో ప్రణాళికను అంతర్భాగంగా మార్చుకోవాలి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో అత్యుత్తమ ఫలితాలు తీసుకురావడానికి తగిన కృషి పలించినదా లేదని గమనించాలన్నారు ప్రతి విద్యా సంవత్సరం తాజా పాఠ్య ప్రణాళిక తయారీపై దృష్టి సారించాలని కోరారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ మానిటరింగ్ అధికారులుచే పరిజ్ఞానం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మొదటి ఎంఈఓ కే రవీంద్రనాథ్, రెండవ ఎంఈఓ ఆవుల సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య, పల్లమాల ప్రధానోపాధ్యా యు రాలు శ్రీమతి గాయత్రి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబ ఆధారిత వృత్తుల బలోపేతానికే

పీఎం విశ్వకర్మ యోజన పథకం

టైలరింగ్ శిక్షణ కార్యక్రమంలో శ్రీటెక్నాలజీ సంస్థ ప్రతినిధి

విశాలాంధ్ర- సత్యవేడు: వారసత్వ కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకాన్ని అమలులోకి తీసుకొచ్చినట్టు శ్రీటెక్నాలజీ సంస్థ ప్రతినిధి చెప్పారు.సత్యవేడు దాసుడిగ్రీ కళాశాలలో హైదరాబాదు శ్రీటెక్నాలజీ ఆధ్వర్యంలో టైలరింగ్పై శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం 7 బ్యాచులకు టైలరింగ్ పై శిక్షణ కార్యక్రమం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శ్రీటెక్నాలజీ ప్రతినిధి మాట్లాడుతూ 2024 జనవరి 22వ తేదీ నుంచి చేతి వృత్తుల వారికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినటు పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు బ్యాచలకు టైలరింగ్పై శిక్షణ పూర్తయిందన్నారు.శిక్షణ కోసం 540 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు.శిక్షణలో పాల్గొనే చేతివృత్తిలబ్ధిదారులకు తొలి రోజు నైపుణ్య పరిశీలన పరీక్ష కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఏడు రోజులు పాటు జరిగే శిక్షణకు హాజరయ్యే లబ్ధిదారుల ఒక్కొక్కరికి పీఎం విశ్వకర్మ యోజన పథకంలో 3500 రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.దీంతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న నెల రోజుల్లోపు 15 వేల రూపాయల విలువ చేసే కిట్లు కూడా అందించడం జరుగు తుందన్నారు.ఇదే గాక శిక్షణలో టైలరింగ్పై ఆన్లైన్ ద్వారా వారి నైపుణ్యాన్ని పెంచుతామన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ విశ్వకర్మ యోజన సర్టిఫికెట్లను పంపిణీ చేస్తామన్నారు. దీంతోపాటు ఐదు శాతం తక్కువ వడ్డీతో ఒక లక్ష రూపాయలు బ్యాంకు రుణాలు కూడా మంజూరు అవుతుం దన్నారు .ఏడాదిలో రుణం మొత్తాన్ని బ్యాంకులో సక్రమంగా చెల్లించిన వారికి మళ్లీ మూడు లక్షల రూపాయలకు రుణం మంజూరు అవుతుందని వివరించారు. ప్రధానంగా చేతివృత్తుల లబ్ధిదారులకు సంబంధించి ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, దేశీయ, గ్లోబల్ మార్కెట్కు అనుసం ధానం చేయడం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.లబ్ధిదారులందరూ తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాగా టైలరింగ్పై శిక్షకులు దివ్య లబ్ధిదారులకు శిక్షణ ఇస్తున్నారు.

తాహసిల్దార్ హత్య దారుణం

విశాలాంధ్ర –చిత్తూరు: విజయనగరం జిల్లా కొండేపల్లి తహసిల్దార్ రమణయ్య ను హత్య చేయడం దారుణమని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఏ హుస్సేన్ అన్నారు.శనివారం ఉదయం విజయనగరం జిల్లా కొండేపల్లి లో తహసిల్దార్ రమణయ్య హత్యను నిరసిస్తూ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తహసిల్దార్ను ఇంట్లోనే హత్య చేయడం దారుణమ న్నారు. ప్రజలకు సేవలు అందించే అధికారులపై దాడులు దారుణం అని నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పున రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తహశీల్దార్లు వెంకటేష్,శేషగిరిరావు, పార్థసారధి ,హేమద్రిరాజు, మధుసూదన్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం తప్పనిసరి

- వ్యాక్సిన్ వేయించుకోండి

-జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: టీబీ రోగులకు పౌష్టికాహారం తప్పనిసరని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా టీబీ రోగులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ టీబీ వ్యాధితో బాధపడుతున్న వారు స్థానిక వైద్యాధికారుల సలహా మేరకు మందులు తో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.అలాగే చల్లటి నీరు,చల్లటి వాతావరణంలో బయటకు వెళ్లకూడదని వాటి ద్వారా శ్వాస కోస వ్యాధులకు గురైయ్యే అవకాశం ఉంటుందన్నారు. టీబీ రోగానికి ప్రథమ స్థాయిలో చికిత్స పొందితే పూర్తి స్థాయిలో నివారించు కోవచ్చన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రికార్డులను పరిశీలించి రోజుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రామీణ స్థాయిలో ఏఎన్ఎం,ఆశా వర్కర్ల వద్ద షుగర్,అస్మా,టీబి,ఆల్కహాల్ సేవించే వారు తదితర వ్యాధులు ఉన్న వారు పేర్లు నమోదు చేసుకుని వైద్యంతో పాటు మందులు పొందాలని అన్నారు.60 సంవత్సరాలు దాటిన వారు టిబి వాక్సిన్ లు వేసుకోవలన్నారు. క్రమంలో తప్పకుండా వైద్యుల సలహాలతో మందులు వాడితే ఎలాంటి వ్యాధి అయినా తగ్గించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక కేంద్రం వైద్యులు సురేష్,సి హెచ్ ఓ వెంకట సుబ్బయ్య,పర్యవేక్షకులు ఈశ్వరమ్మ,డేవిడ్,పుష్ప,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోహిత్ అన్నయ్యను గెలిపించండి : చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని మీ అమూల్య మైన ఓటును ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శనివారం మండలంలో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సొరకాయల పాళ్యం పంచాయతీ పరిధిలోని ఆది ఆంధ్ర వాడ, కమ్మపల్లి ఆది ఆంధ్ర వాడ,గణేష్ పురం పంచాయతీ పరిధిలోని గణేష్ పురం, ఆది ఆంధ్ర వాడల్లో గడపగడపకు వెళ్లి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ తమ అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీలకతీతంగా సహాయసహ కారాలు అందిస్తారని తెలిపారు కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లందుల సుధాకర్ రెడ్డి,వల్లేటి భానుకుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మహేంద్ర రెడ్డి,టి గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ ఎద్దుల రాజేష్, ఏనుగంటి భాస్కర్ నాయుడు, పురుషోత్తమ నాయుడు, భాస్కర్ యాదవ్, యస్ యస్ కోటి, ప్రతాప్ యాదవ్, నెల్లేపల్లి వెంకటేష్,మణి, పుష్ప కాంత్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి, భాస్కర్ రాయలు, తదితరులు పాల్గొన్నారు.

దందోలు భక్తవత్సలరెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ సభ్యులు దందోలు భక్తవత్సలరెడ్డిని శనివారం బొజ్జల రిషితారెడ్డి పరామర్శించారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా ఆమె ఎగువవీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా దందోలు భక్తవత్సలరెడ్డిని బొజ్జల రిషితారెడ్డి పరామర్శించి... ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకు న్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కామేష్ యాదవ్, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, కృష్ణమనాయుడు, ఈశ్వర్‌రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో పాణ్యం శాసనసభ్యులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. రాంభూపాల్ రెడ్డి మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వ చనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో సతీష్ మల్లిక్, వీఆర్వో నాగభూషణం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

-బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో శనివారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంటు జిల్లా ఇంచార్జ్ టీడీపార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ... దేశంలో నీతివంతమైన పార్టీ బీజేపీ అన్నారు. నరేంద్ర మోదీనాయకత్వంలో దేశానికి అవసరమైన ఎన్నో ధైర్యవంతమైన నిర్ణయాలను తీసుకున్న ఘనత బీజేపీదే అన్నారు. దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. పేదలు, రైతుల కోసం, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. చిన్న అవినీతి లేకుండా పరిపాలిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పార్టీలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. ఓటు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందన్నారు. ఐదేళ్లలో రూ.వేల కోట్లు అవినీతి చేసి... భూ దోపిడీ, దౌర్జన్యలు చేస్తున్నవారు ఏ ముఖంతో ఓటు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త రాబోవు ఎన్నికల కోసం సమాయత్తం కావాలని కోరారు. ఈ బీజేపీ నేతలు అమరనాథ్, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, వివిధ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా మోర్చా సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండర్ -14 జాతీయ కబడ్డీలో పాల్గొన్న సదుం గురుకుల విద్యార్థి పవన్ కుమార్

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి 9 వ తరగతి చదువుతున్న వై. పవన్ కుమార్ 67 నేషనల్ గేమ్స్ కబడ్డీ పోటీలో భాగంగా జార?ండ్ రాష్ట్రం రాంచీలో జనవరి 24 - 26 తేదీల్లో జరిగిన అండర్- 14 బాలు రు విభాగంలో పాల్గొనడం జరిగింది. అండర్ 14 జాతీయ కబడ్డీ క్రీడ లో ఎంపిక కావడం పట్ల వై పవన్ కుమార్ ఎంతో ఆనందదాయకం అవడం జరిగింది. అదేవిధంగాప్రిన్సిపల్‌వి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: సంక్షేమ పథకాలతో పేదల బ్రతుకులు మార్చుతున్న సంక్షేమ రథ సారథి జగనన్నకు అక్కడి జనం జేజేలు పలి కారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుం డా అభివృద్ధి పనులను పూర్తి చేసి కష్టంలో నేనున్నాను అంటూ అండగా నిలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. చంద్రగిరి మండలం కందుల వారి పల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు గజ మాలలు వేసి పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామ దేవతలకు పూజలు చేసిన హర్షిత్ రెడ్డి ఆపై ప్రతి గడపలో సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు, ఇంతకాలం జరిగిన అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని జగనన్నను ముఖ్యమంత్రిగా చూడా లని అభ్యర్థించారు. కరోనా కష్టంలో చేసిన సాయం ఎన్నటికీ మరువలేము.కరోనా సమ యంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును మరువలేమని స్థానిక ప్రజలు గుర్తు చేశారు. కరోనా కష్టంలోనే కాదు, వరదలు వచ్చినపుడు కూడా ఎవ్వరికి ఏ అవసరం ఉన్నా ఆయనే ముందుకు వచ్చి సాయం చేశారని, అడగకనే అన్నీ ఇచ్చే నాయకుడు దొరకడం తమ అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. పలు చోట్ల కర్పూర హారతులతో చెవిరెడ్డి బిడ్డ హర్షిత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన మహిళలు వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

వన్యప్రాణుల నుంచి రక్షణపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వన్య ప్రాణులు, విష జీవుల నుంచి ఎలా రక్షించుకోవాలనే అంశంపై శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లు గిరిజన కాలనీలో శనివారం యంగ్ ఎంప్లా యిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిం చారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స మొదలైన అంశాలపై అటవీశాఖ అధికారులు అవగా హన కల్పించారు. గ్రామస్థులకు పాదరక్షలు, దుప్పట్లు, ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. మానవసేవే మాధవసేవ అన్నారు. యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయికిరణ్ ,శ్రీనివాసులు, చంద్ర, సురేష్, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పనస కోన హర హర తీర్థంలోని పురాతనమైన శివాలయ పునర్నిర్మాణ పనులను శనివారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శివాలయ పునర్నిర్మాణ పనులు మహాశివరాత్రిలోగా పూర్తి చేసి కుంభాభిషేకం నిర్వహించాలన్నారు. హరహర తీర్థంలో శివాల యానికి కావాల్సిన నూతన శివలింగం, నందీశ్వరుడు విగ్రహాన్ని వెంటనే తెప్పించి జలవాసం దానవాసంలో పెట్టా లని అధికారులకు ఆదేశించారు.వచ్చే శివరాత్రికి భక్తులందరూ హర హర తీర్థంలో స్వామి వారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని జయరామారావు వీధి నందు గల శ్రీకాళహస్తి బ్రాంచ్-1 శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు పాఠశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు క్రీడా దినోత్సవం గురించి పిల్లలకు చక్కగా తెలియజేశారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సురేష్, వైస్ ప్రిన్సిపల్ సి.సుధాకర్, ఏఓ శివక్రిష్ణ రాజు, అకడమిక్ ఇన్‌ఛార్జి వెంకటేశులు, ప్రైమరీ ఇన్‌ఛార్జిలు మాధవి లత, వి.గౌరి, ఉపాధ్యాయినిలు పాల్గొని పిల్లలకు క్రీడా దినోత్సవం గురించి వివరించి, గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

టిడిపి బీసీ సెల్ నాయకురాలు కాశి అలివేలమ్మ మృతి బాధాకరం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకురాలు కాశి అలివేలమ్మ మృతి బాధాకరం అని శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, చోడవరం గ్రామపంచాయతీకి చెందిన బీసీ సెల్ నాయకుడు గ్రామ కమిటీ అధ్యక్షులు కాశి తాతయ్య తల్లి కాశి అలివేలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే చోడవరం గ్రామానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమా లవేసి నివాళులు అర్పించి, వారి కుమారుడు తాతయ్యను ఓదార్చుతూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాసరం భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, బీసీ సెల్ నాయకులు సురేంద్ర యాదవ్, యూనిట్ ఇంచార్జ్ మునిరాజా, ఎస్సీ సెల్ నాయకులు వెంకటయ్య, గురునాథం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా అలివేలమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రాజీవ్ నగర్‌కు అధికార పార్టీల నేతలు పరుగులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల రాజీవ్ నగర్ కు శనివారం అధికార పార్టీ నేతలు పరుగులు తీశారు. విశాలాంధ్రలో ఈ నెల 2వ తేదీన 'రాజీవ్ నగర్ లో కష్టాల కాపురం' అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనంపై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి స్పందించారు. రాజీవ్ నగర్ లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని తన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కమిషనరు రమేష్ బాబుకు సూచిం చారు. ఆయన సూచనల మేరకు బియ్యపు పవిత్రారెడ్డి, కమిషనరు రమేష్ బాబు రాజీవ్ నగర్ వెళ్లి స్థానికులతో సమావేశం నిర్వహిం చారు. వారి సమస్యలను అడిగి తెలుసురకున్నారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రభాకర్, పాండు, ఆలేశ, రాజారెడ్డి, పాండు, ఎల్లయ్య, రాంమోహన్, సత్యబాబు, మునిరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేస్తా ప్రజలకు రుణపడి ఉంటా

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం : తాను నియోజకవర్గ ప్రజలకు సేవలు చేసి ప్రజలకు రుణపడి ఉంటానని డిప్యూటీ సీఎం కలత్తురు నారాయణస్వామి అన్నారు. శనివారం కార్వేటి నగరం గార్లమెట్ట కూడలి వద్ద క్రేన్ తో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి ఎంపీపీ లత బాలాజీ ఆధ్వర్యంలో గజమాలవేసి స్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చి నారాయణస్వామి జిందాబాద్ అంటూ నినాదాలు చేపట్టారు. పలువురు నాయకులు డిప్యూటీ సీఎంకు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ధన శేఖర్ వర్మ, గుణవతి లోకనాథ నాయుడు, వైస్ ఎంపీపీ మణెమ్మ, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేవకి లోకనాథ్ రెడ్డి, సాలువలు, కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో 70% అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని మిగిలిన 30% పనులు కూడా త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదల కోసం ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తనకు నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అందర్నీ కలుపుకుంటూ పోతానని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు హోటల్ ని ఓట్లు అడిగే హక్కు లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శేషాద్రి, పట్టాభి రెడ్డి, గోపీనాథ్, మొరాజీరెడ్డి, పురుషోత్తం, పద్మనాభ రెడ్డి, శివ ప్రకాష్ మొదలి,సుబ్రమణ్యం, గాంధీ, సుందర్ రాజ్, మురగయ్య, వరాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల సుధీర్ రెడ్డికి మీ మద్దతు తెలుపండి

ఇంటింటికి మీ బొజ్జలలో బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రానున్న ఎన్నికల్లో బొజ్జల సుధీర్ రెడ్డి కి మీ మద్దతు తెలిపి ఆశీర్వదించాలని ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో బొజ్జల రిషితా రెడ్డి ప్రజలను కోరారు. శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురం ఎగువీధి, దిగువీధి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి గారు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. దందోలు భక్తవత్సల రెడ్డిని వారి స్వగృహం లో కలిసి ప్రచారం ప్రారంభం చారు. బొజ్జల రిషితా రెడ్డితో ప్రచారంలో పాల్గొంటానని వచ్చిన భక్తవత్సల రెడ్డి పర్యటనలో పాల్గొన్నారు. బొజ్జల రిషితారెడ్డికి ప్రతి ఇంటా దుషలవాలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి తొండమాన్ పురం ఎగువీధి, దిగువీధి గ్రామ ప్రజల నుండి మంచి స్పందన లభించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల రిషిత రెడ్డితో పాటు ముఖ్య అతిథిగా బొజ్జల సుధీర్ రెడ్డి మామ జంగాలపల్లి తులసి రామి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి బత్తిరెడ్డి, యూనిట్ ఇంచార్జి దామోదర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ వాణి,చెంచయ్య నాయుడు, ఈశ్వర్ రెడ్డి,పాపిరెడ్డి,రవీంద్ర రెడ్డి,జగదీశ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి,మల్లీశ్వరమ్మ,శుభాషిణి, కుమార్ స్వామి, భరత్, రోసిరెడ్డి, సురేంద్ర రెడ్డి, మహేష్, సుజాత, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రఘురామి రెడ్డి, శ్రీనివాసులు, మునెంద్ర, నారాయణ,మిద్దున్ ,మునస్వామి,వానెమ్మ, విజయ్ కుమార్, మోహన్ కృష్ణ, రవి, జగదీశ్ రెడ్డి, సురేష్, తేజ కుమార్, రవి, సునీల్ బాబు, హరి, మౌనిస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో అన్నదాతకు అన్యాయం

-వినుత కోటా

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: వైసీపీ హయాంలో అన్నదాతకు తీరని అన్యాయం చేశారని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా అన్నారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్' కార్యక్రమంలో భాగంగా 52వ రోజైన శనివారం ఆమె శ్రీకాళహస్తి మండలం రామానుజపల్లె పంచాయతీలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత కోటా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలను వారు వివరించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... జగన్ తన పాదయాత్ర సందర్భంగా ప్రతి రైతుకి ఉచితంగా బోరు వేయిస్తానని మాట ఇచ్చి మడమ తిప్పారన్నారు. జగన్ విధానాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. అందుకే అన్నదాతలు అందరూ కలసి వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. ఇక ఆమె టీడీపీ- జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వ అవశ్యకతను గురించి తెలిపారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వ దించాలని... తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, నాయకులు జనార్ధన్ , జనసైనికులు గణేష్, శివ , రాము , పట్టణ అధ్యక్షుడు తోట గణేష్ , ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ , ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ , నాయకులు రవి కుమార్ రెడ్డి, నిలీష్ కుమార్, వెంకట రమణ యాదవ్, వినోద్ కుమార్, చందు యాదవ్, పేట చిరంజీవి, పేట చంద్ర శేఖర్, సురేష్, లక్ష్మి, శారద,జనసైనికులుబబ్లు,కుమార్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వ ర్యంలో పలమనేరు పట్టణంలో ఆదివారం చేపట్టనున్న జయహో బీసీల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్.బి.సి. కుట్టి కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జయహో బీసీ కార్యక్రమం పై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జయహో బీసీ కార్యక్ర మానికి తెలుగుదేశం, జనసేన నాయకులతో పాటు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజల అనం తరం రంగాపురం,ముత్తాచారి పాలెం, బజారు వీధి మీదుగా భారీ ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించనున్న బహిరంగ సభలో మాజీ మంత్రి ఎన్. అమర్నాథరెడ్డితో పాటు నియోజకవర్గ ముఖ్య నాయ కులు పాల్గొంటారన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు జే. శ్రీనివాసులు, నాయకులు లోకేష్ ఆచారి, వెంకటరమణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నన్ను మళ్లీ ఆశీర్వదించండి

విశాలాంధ్ర -గంగాధర నెల్లూరు: మళ్లీ మీ చల్లటి మనసుతో నన్ను ఆశీర్వదించండి అభివృద్ధిలో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలబెడతానని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు ఆయన శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నన్ను రెండు పర్యాయాలు వారి మంచి మనస్సు తో నన్ను గెలిపించారు ఈసారి కూడా జగనన్న నాపై నమ్మకంతో మూడోసారి నాకు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చినందుకు ఆయనకి ఎప్పుడు రుణపడి ఉంటానని ప్రజలు కూడా మీ ఇంటిలో ఒకడిగా నన్ను భావించి ఈసారి కూడా నన్ను గెలిపించాలన్నారు అదేవిధంగా ఈసారి ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్నాయని ఇందులో ధర్మమే గెలుస్తుందని జగనన్న పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంటే ప్రతిపక్షం వాళ్ళు ప్రజలను వెన్నుపోటు పడవమే లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజలకు కూడా వీళ్లను వీళ్ల హామీలను నమ్మే పరిస్థితి లేదని రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని 175 స్థానాల్లో వైసిపి విజయకేతనం ఎగరవేయడం ఖాయమని దీనిని ఆపడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతి నిర్మాకారానికి మహిళలే మూలం

ప్రముఖ శతావధాని ఆముదాల మురళి

విశాలాంధ్ర - పలమనేరు : జాతి నిర్మాణానికి మహిళలే మూలమని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి అన్నారు. శనివారం రామ కృష్ణ సేవాసమాజం పుదిపట్ల (తిరుపతి), తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాతీయ పునరుద్ధరణలో మహిళాశక్తి పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నిరంగాలలో స్త్రీలు ఎదిగినప్పుడు దేశాభివృద్ధి సులభమవుతుందనిన్నారు. బాలికలు ఇష్టపడి చదివి నప్పుడు ఏదయినా సాధించగలరన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమాజం నిర్వాహకులు రామ కృష్ణ, సుధాకర్ రెడ్డి,అచ్యుతానంద. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి-తులసీనాథం నాయుడు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వృద్ధులకు వారికీ వర్తించు చట్టాలపై జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ అవగాహన కల్పించారు. 12 వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాలమేరకు తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామంలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం నందు న్యాయవిజ్ఞాన సదస్సు జరిగినది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కృష్ణ ప్రియా మాట్లాడుతూ వృద్ధులకు సంబంధించిన పెన్షన్లు, ఉచిత న్యాయ మొదలైన అంశాల గురించి అవగాహన కల్పించారు. మీకు ఏ సమస్య వున్నా అర్జీ రూపంలో తెలిపినచొ పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. న్యాయ సలహాలకు 15100 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, న్యాయవాదులు, అమ్మ అనాధ వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు భూలక్ష్మి, పారా లీగల్ వాలంటరీ,కోర్ట్ సిబ్బంది, ఆశ్రమ వృదులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కజొన్న పంట ఆసక్తి చూపుతున్న రైతు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని అన్నూరు గ్రామ పరిధిలోనే వి లోకనాథరెడ్డి అనే రైతు 10 ఎకరాలలో సీమన్ కంపెనీ కి చెందిన మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు. ఈ పంట దిగుబడి రావాలంటే 120 రోజులు పడుతుందన్నారు. సీమన్ కంపెనీ వారే పంట పదివేల రూపాయలు పెట్టుబడి అందిం చడం జరిగిందన్నారు. మొక్కజొన్న విత్తనం నాటి దాదాపుగా రెండు నెలలు పూర్తయిందని, ఇంకో రెండు నెలలు కు పంట దిగుబడి వస్తుందన్నారు. ఈ విత్తనం పశ్చిమగోదావరి జిల్లా నుండి విత్తనం తెచ్చుకోవడం జరిగిందన్నారు. కంపెనీ వారు 10000 రూపాయలు, అదేవిధంగా పురుగుల మందు,వితనం, కలుపుమందు అందిస్తుందని. తెలియజేశారు 10000 రూపా యలు పెట్టుబడి సహాయం కింద అందించడం జరిగిందన్నారు. ఎకరాకు మూడున్నర టన్ను మొక్కజొన్న దిగుబడి వస్తుందన్నారు. ఈ పంటపై రైతులు మొగు చూపుతున్నారని పేర్కొన్నారు. ఎకరాకు 80 వేల రూపాయలు అందులో 30000 పెట్టుబడి పోగా 40000 ఆదాయం వస్తుందన్నారు. ఈ మొక్కజొన్న పంటను రైతులు లోకనాథ నాయుడు, హమీద్, మునికృష్ణ లు పరిశీలించి మొక్కజొన్న గురించి రైతును అడిగి తెలుసుకున్నారు.

గ్రామ రెవిన్యూసహాయకుల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర -చౌడేపల్లి: మండలం లోని 19 గ్రామ పంచాయతీలకు గాను గ్రామ రెవి న్యూ సహాయకులు కలరు.అందులో ప్రతి సంవత్సరం వారి సమస్యలు పరిష్కార ములు,నైట్ డ్యూటీలు,ఇంచార్జ్లు పరిష్కారాల కొరకు సంఘ ఎన్నికలు నిర్వహిస్తు టారు.ఈ సందర్భముగా మండలం లో అధ్యక్షుడి గా రెడ్డిరాజు (లద్దిగం), ఉపాధ్యక్షుడు గా రెడ్డెప్ప(దుర్గసముద్రం),,ఖోశాధికారి గా భాస్కర్(కొండామర్రి), ,సహాయ ఖోశాధికారిగా రెడ్డెప్ప(గడ్డం వారిపల్లి) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఆత్మీయ వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోగత రెండన్నర సంవత్సరాలుగా పనిచేస్తున్న టువంటి తాహశీల్దార్ యస్.మాధవరాజు నేడు ఎన్నికల నేపథ్యం లో కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలానికి బదిలీ పై వెళ్తున్న సందర్భ ముగా స్థానిక తాహశీల్దార్ కార్యాలయం మీటింగ్ హాలు నందు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి తాహ శిల్దార్ మాధవరాజు సతీసమేతంగా వచ్చారు.ఈ సందర్భముగా తాహశీల్దార్ మాధవ రాజు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసినన్ని రోజులు సిబ్బంది అందరూ సహాయ సహకారాలు అందించారని,మనం ప్రభుత్వ ఉద్యోగుల మనిమన కోసం ఎందరో వస్తుంటారని వాళ్లను మొదట కూర్చో నబెట్టి వారి సమస్యలను క్షుణ్ణంగా వింటే సగం సమస్య పరిష్కారమౌతుందని,ఆ తర్వాత మన వంతుగా సహాయం చేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భముగా 10 కే.జి ల కేక్ కట్ చేశారు.మండలం లో గల రాజకీయ నాయకులు, సర్పంచులు,రైతులు అధిక సంఖ్య లో పాల్గొని దుశ్శాలువ తో మాధవ రాజును సన్మానించారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి,జడ్పీటీసీ నడింపల్లి దామోదర్ రాజు,వై.కా.పా మండలాధ్యక్షులు కురపర్తి అంజిబాబు,వైస్ యం.పి.పి నరసింహ యాదవ్,సింగిల్ విండో ఛైర్మన్ రవిచంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్, రుక్మిణమ్మ,స్థానిక సర్పంచ్ భరత్ వరుణ్, మాజీ యం.పి.పి రెడ్డిప్రకాష్, ఈ.ఓ పి.ఆర్.డి.కృష్ణవేణి,డిప్యూటీ తాహశీల్దార్ మాధవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ నాయక్ ,వి.ఆర్.ఓ లు,వి.ఆర్.ఏ లు,సర్వేయర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జా దారులనుండి భూమిని కాపాడండి

సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మద్దెల సుబ్రమణ్యం డిమాండ్

విశాలాంధ్ర - పలమనేరు : కబ్జా దారులనుండి భూమిని కాపాడి భూమి లేని నిరుపేదలకు న్యాయం చేయాలని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి మద్దెల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలో పలమనేరు ప్రెస్‌క్లబ్‌లో భూ బాధితులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వికోట మండలం కొంగాటం పంచాయతీ కన్నమ నాయనపల్లి లో ఉన్న భూమి కోసం భూమి కోసం గత మూడు సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరిగిన బాధితులకు న్యాయం చేయలేదని వాపోయారు.ఆ భూమి నీ స్థానికం గా రాజకీయ నాయకులు అందతో వి ఆర్ ఎ,సంఘమిత్ర, వాలంటీర్ లు కలిసి భూమినీ కబ్జా చేయడానికి కుట్ర పన్నుతున్నారని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి,బిసి మైనారిటీ అభ్యున్నతి కోసం అనేక జీ ఓ లు తీసుకువచ్చామని పలు మీటింగ్ లో ప్రగల్బాలు పలుకు తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో మీ నాయకులు అవినీతి అక్రమాలను పరిశీలించి అరికట్టాలని కోరారు. లేని పక్షంలో బాధితుల తరుపున సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఆయన తో పాటు సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్రా మంజునాథ్, బాధితులు నగేష్,అంబరీష్,హరికృష్ణలు పాల్గొన్నారు.

సిమ్యులేషన్ సాఫ్ట్ వేర్ బోధనతో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఉపాధ్యాయులు బోధనలో సిమ్యులేషన్ సాఫ్ట్ వేర్ ను వినియోగించుకుని తరగతి గదిలో బోధిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని డీఈవో డాక్టర్ శేఖర్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సబ్ డివిజన్ స్థాయిలో ఫిజిక్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన సిమ్యులేషన్ సాఫ్టేర్ వినియోగం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్యకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు బోధన సులభతరమైన ఉన్నట్లు చెప్పారు. గణితం, ఫిజిక్స్, బయాలజీ ఉపాధ్యాయులు దీనిపై అవగాహన పెంచుకుని బోధన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏఎంవో మధు, ఎంఈవో బాలయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఆర్పీలు దేవేంద్ర, రవికుమార్, మోహన్ కుమార్, సురేంద్ర, కేఎం కృష్ణ, స్వప్న ,రామ్ బత్తయ్య, సీఆర్ ఎంటీలు ముని మోహన్, శాంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

-వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ఏర్పేడు: బీసీల అభివృద్ధి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఈ పార్టీ నేత వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి చెప్పారు. ఏర్పేడు మండలం వికృతమాలలో శనివారం బీసీ నేతలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీసీలకు వైసీపీ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రవ్ ఆస్పత్రి అధినేత సిపాయికి శాసన మండలి పదవితో పాటు శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు ఛైర్మన్ మధురెడ్డికి ఇచ్చారన్నారు. అదేవిధంగా ధర్మకర్తల మండలిలో ఇద్ద రికి స్థానం కల్పించారన్నారు. ఈ ఘనత బియ్యపు మధుసూద నరెడ్డికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలు అందరూ వైసీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రత్నంరెడ్డి, ఎల్లప్పరెడ్డి, దామురెడ్డి, గెరటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఎంపీగా పోటీచేస్తా..త్వరలోనే పోటీ చేసే పార్టీ పేరు ప్రకటిస్తా

గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు సంచలనాత్మక ప్రకటన

విశాలాంధ్ర - గూడూరు : ప్రాణమున్నంత వరకూ ప్రజలతోనే ఉంటానని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వర ప్రసాద్ రావు అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. చిరంజీవి ఆదరించారన్నారు. ఎంపీగా ఐదేళ్ల ప్రజలకు సేవ చేశానన్నారు. తిరుపతి పరిధిలో ఆరు పార్టీ కేంద్రాలను ఏర్పాటు చేశానన్నారు. నేషనల్ హైవే, రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేశానన్నారు. దుగరాజపట్నం పోర్టు కోసం నిరాహార దీక్షలు చేశానన్నారు. మత్స్య సంపద పై ఆధారపడి ఉన్న వేల కుటుంబాలకు పులికాట్ ముఖద్వారం తెరిపించి జీవనభృతి కల్పించేందుకు కృషి చేశానన్నారు.తర్వాత జగన్ అవకాశమిచ్చారన్నారు. వైసీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు జగన్ ను జైల్లో కలిశానన్నారు. విజయమ్మ ఆధ్వర్యంలో వైసీపీలో చేరానన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నానన్నారు. తన ఏకైక ఎజెండా సామాజిక న్యాయం, సమానత్వం అన్నారు. 2009 నుండి 14 వరకూ ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నానన్నారు. ఎంతోమంది పార్టీ వీడినా పార్టీలో కొనసాగానన్నారు. కష్ట పడి నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసినా టికెట్ ఇవ్వలేదన్నారు. కుటుంబాన్ని విడిచిపెట్టి ప్రజలకోసం పనిచేశానన్నారు. గూడూరులో గతంలో ఎవరూ చేయని అభివృద్ధిని చేసి చూపానన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో రూ. 150 కోట్లతో ఆదిశంకర సమీపంలో భారీ వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకు న్నానన్నారు. రైల్వే పై ఓవర్ బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్ట్, రెండవ పట్టణం వైపు టికెట్ కౌంటర్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి దోహదపడ్డానన్నారు. కూరగాయల మార్కెట్, రైతు బజార్, టవర్ క్లాక్ నిర్మాణం సీఎం ఇచ్చిన నిధులతోనే అభివృద్ధి చేశానన్నారు. టీటీడీ కల్యాణ మండపం, రాజవీధిలో సీసీ రోడ్డు నిర్మాణం, ఎనిమిది కోట్ల రూపాయలతో ఆటో నగర్ ఏర్పాటు, పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. సిలికా, ఇసుక, క్వార్ట్జ్ లలో జోక్యం చేసుకోలేదన్నారు. గ్రామ సభల తీర్మానంతోనే సిలికా పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. చివరి క్షణం వరకూ ప్రజలతోనే ఉంటానన్నారు. మేరిగ మురళీధర్ కు గూడూరు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే తనకు తిరుపతి ఎంపీ కేటాయించమని అడిగాను. సీఎం ఓకే చెప్పి తీరా వేరొకరికి ఇచ్చారన్నారు. సర్వే కూడా అనుకూలంగా వచ్చిందన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి అనుభవజ్ఞుడు, ధైర్యవంతుడై ఉండాలన్నారు. పవన్ పెద్ద మనసు చేసుకుని మంగళగిరికి పిలిపించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానన్నారు. ఏ పార్టీ తరపున పోటీ చేయనున్నది త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వరప్రసాద్ రాజకీయాన్ని ప్రజలు కూడా గమనిస్తారన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ఇండిపెండెంట్ గానైనా పోటీ చేస్తానని ప్రజలలో ఉండడమే తన లక్ష్యమన్నారు. అనంతరం ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

ఇంటర్మీడియట్ విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలం పాతవీరాపురం గ్రామానికి చెందిన 17ఏళ్ల బాలిక అదృశ్యమైంది. ఈ ఘటనపై బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో శనివారం ఏర్పేడు ఎస్ఐ జిలానీ కేసు నమోదు చేశారు. పాతవీరాపురం గ్రామానికి చెందిన బాలిక శ్రీకాళహస్తి పట్టణంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈమె శుక్రవారం కళాశాలకు వెళ్లింది. ఆ తరువాత ఇంటికి రాలేదు. బాలిక తల్లిదండ్రులు పలుచోట్ల వెతికినా ఫలితం లేక పోయింది. దీంతో వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఆదిమూలంను కలిసిన టిడిపి ఎస్సీ సెల్ నేత ఎమ్మెస్ రవి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ :నారాయణ వనం మండలం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను శనివారం ఆయన స్వగృహంలో టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిని ఎమ్మెల్యే ఆదిమూలం ఆయన కుమారుడు జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై కొద్దిసేపు వారిద్దరి మధ్య చర్చ జరిగింది. మీరు టిడిపిలోకి రావడం తద్వారా సత్యవేడు నియోజకవర్గంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని రవి వివరించారు. నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మిమ్మల్ని చిరకాలం నియోజకవర్గ ప్రజలు గుర్తించుకునేట్లు చేస్తుందన్నారు. మీ ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు మిమ్మల్ని అభిమానిస్తూ ఆరాధిస్తున్నారు. అయితే పదవులు పొందిన విశ్వాసం లేని కుక్కలు మాత్రం మీకు అన్యాయం జరిగితే కనీసం జాలి కూడా చూపకపోవడం వారి విశ్వాస ఘాతుకానికి నిదర్శనం అన్నారు. మీ సేవల్ని ప్రజలు టిడిపి అధినాయకులు గుర్తించి గౌరవప్రదంగా గౌరవిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.

నెహ్రూ యువ కేంద్ర జిల్లా సలహా మండలి సభ్యుడిగా గిద్దలూరి మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : నెహ్రూ యువ కేంద్ర తిరుపతి జిల్లా సలహా మండలి సభ్యుడిగా గిద్దలూరు మనోజ్ కుమార్ నియమిస్తూ నెహ్రూ యువ కేంద్రాల డైరెక్టర్ నితీష్ కుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు పట్టణానికి చెందిన గిద్దలూరి మనోజ్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఏబీవీపీలో గతంలో జాతీయ కార్యవర్గ సభ్యులుగా, ప్రస్తుతం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీకి చేస్తున్న సేవకు గుర్తించి శనివారం ఆయనకు నామినేటెడ్ పోస్ట్ నెహ్రూ యువ కేంద్ర తిరుపతి జిల్లా సలహా మండల సభ్యుడిగా నియమించారు. గిద్దలూరి మనోజ్ కుమార్ నామినేటెడ్ పోస్ట్ నియామకంపై రాష్ట్ర, జిల్లాలోని బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

డీఎస్సీ పేరుతో జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర

ఇది మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ

నిరుద్యోగుల్ని మరోసారి వంచించిన జగన్

గంజాయి రవాణాలో ప్రథమ స్థానం

మీడియా సమావేశంలో మాజీ మంత్రి అమర్

విశాలాంధ్ర - పలమనేరు : రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెర లేపారని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి విమర్శించారు. వైకాపా ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట నోటిఫికేషన్ విడుదల చేయ డంపై స్పందిస్తూ ఆయన పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్మోహన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదని అదొక దగా డీఎస్సీ అని అభివర్ణించారు. రాష్ట్రంలో 50,892 ఖాళీలు ఉంటే కేవలం 6100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు. జనవరి 1 నే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని గతంలో హామీ ఇచ్చి నాలుగున్నరేళ్ళుగా జగన్ చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలని నిలదీశారు. మరోవైపు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా మంత్రి బొత్సా కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా జగన్మోహన్ రెడ్డి మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి హయాంలో రాష్ట్రం పెట్టుబడులకు గమ్య స్థానంగా ఉంటే నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంతో హబ్ గా మారిపోయిందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. అధికార వైకాపా నేతల కనుసన్న లోనే గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారారంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుందని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే ఇలా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడి పట్టుబడడం జగన్ రెడ్డి పాలనకు అద్దం పడుతోందని ఇలాంటి అర్థిక నేరస్తుడికి వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పి రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

తహశిల్దార్ చిన్న వేంకటేశ్వర్లుకు ఘన సత్కారం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: రామచంద్రాపురం మండల తాసిల్దార్ జి చిన్న వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా నంద్యాల మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ చిన్న వేంకటేశ్వర్లుకు రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా దుశ్శాలవతో సన్మానించి సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రామచంద్రాపురం మండలానికి రెండున్నర సంవత్సరాల క్రితం విధుల్లోకి చేరానని పార్టీలకతీతంగా ప్రజలకు ప్రజాప్రతినిధులకు రెవెన్యూ సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందన్నారు మీరు చూపిన అభిమానం మరువలేనిది మీకు కృతజ్ఞుడుగా ఉంటా నన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లీ భానుకుమార్ రెడ్డి, ఎంపిటిసి యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ మాదాసు మురగయ్య, బాదూరు లోకనాథ్ రెడ్డి,ఆర్ ఐ కృష్ణమ్మ,డిటి పునీతారాణి, రెవెన్యూ సిబ్బంది ప్రేమ్ కుమార్, వి ఆర్ ఓ లు ప్రసాద్, నాగజ్యోతి, చిరంజీవి, విజయభాస్కర్ రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ళు కింద మంజూరు చేసిన

ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ జరగాలి: కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి రూరల్ : పేద ప్రజలకు అందరికీ సొంత ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను దుర్గసముద్రం సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ తనిఖీ చేసి ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి రూరల్ పరిధిలోని దుర్గసముద్రం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం కింద పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలపై సర్వ హక్కులు కల్పించే రిజిస్ట్రేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారికి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలనే సత్సంకల్పంతో ఇచ్చిన ఇంటి పట్టాను లబ్దిదారుల పేరు మీద రిజిష్టర్ చేయించి వారికి సర్వ హక్కులు కల్పిస్తోందని, పది సంవత్సరాల తర్వాత సదరు పట్టాను క్రయ విక్రయం చేసుకునే హక్కు లబ్ధిదారులకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ రిజిస్ట్రేషన్ కార్యక్ర మం మిషన్ మోడ్ లో జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వర రావు, హౌసింగ్ డిఈ లు మోహన్, శ్రీరామ్ రెడ్డి, ఎంపిడిఓ చంద్రగిరి రమేష్, ఆర్ఐ శివ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ సనాతన ధర్మపరిరక్షణలో టీటీడీ ముందంజ

- అనుగ్రహభాషణంలో స్వామీజీల ఉద్ఘాటన

విశాలాంధ్ర– తిరుమల కల్చరల్: తిరుమల ఆస్థాన మండపంలో టీటీడీ నిర్వహిస్తున్న మూడు రోజుల ధార్మిక సదస్సులో మొదటి రోజైన శనివారం పలు ప్రాంతాల నుండి 25 మంది స్వామీజీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు అనుగ్రహ భాషణం చేస్తూ సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో టీటీడీ ముందంజలో ఉందని, భవిష్యత్తు లోనూ దీన్ని కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వామీజీలు అనుగ్రహభాషణం వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ విద్యాశ్రీశ తీర్థ స్వామి :సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, వ్యాప్తిలో టీటీడీ దేశంలోనే ముందుంది. టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డిని అభినందిస్తున్నా. హిందూ ధర్మ ప్రచారానికి ఆయన గతంలోను, ప్రస్తుతం అంకితభావంతో సేవలందిస్తున్నారు. అదేవిధంగా అఖండ సుందరకాండ, గీతాపారాయణం మొదలైన పారాయణాలతో యువతలో భక్తిని పునరుజ్జీవింప చేసేందుకు టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారు.శ్రీ శుశ్రుతానంద మాతాజీసనాతన హిందూ ధర్మ ప్రచారం కోసం మరిన్ని ధార్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు టీటీడీ ఛైర్మన్, ఈవోల నిబద్ధత, అంకితభావాన్ని అభినందిస్తున్నాం. ఈ కార్యక్ర మాలు ప్రతి మూలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నా. శ్రీ స్వాత్మానం దేంద్ర సరస్వతి స్వామి టీటీడీ ధార్మిక కార్యక్రమాలు యువతలో ధార్మిక ఉత్సాహాన్ని నింపి సన్మార్గం వైపు నడిపిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో టీటీడీపై వస్తున్న అవాస్తవాలతో కూడిన విమర్శలను ఎస్వీబిసి ధార్మిక కార్యక్రమాల ద్వారా టీటీడీ విజయవంతంగా తిప్పి కొడుతోంది. గో సంరక్షణ కార్యక్రమాలు చక్కగా ఉన్నాయి. ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన అధికారిక నివాసంలో గోశాలను నిర్మించి గోసంరక్షణ కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం. ధార్మిక కార్యక్రమాలకు కూడా టీటీడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించాలి.శ్రీ శివ దర్శనం మాతాజీసమాజంలో శత్రుత్వాలు, ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరిలో సనాతన హిందూ భావాలను బయటకు తీసుకురావడానికి ధార్మిక కార్యక్రమాలు చాలా అవసరం. పాఠశాల, కళాశాల స్థాయిలో సిలబస్‌లో ధార్మిక విషయాలను జోడించాలి. గతంలో శుభప్రదం నిర్వహించేవారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు దీన్ని పునఃప్రారంభించాలి.శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ తిరుమల దివ్యక్షేత్రంలో ధ్యాన మందిరాలు ఏర్పాటు చేయాలి. ఎస్వీబీసీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ధార్మిక కార్యక్రమాలను సమాజంలోకి తీసుకెళ్లాలి. విద్యార్థులు, యువత, మహిళల్లో దాతృత్వం పెంచేలా చర్యలు తీసుకోవాలి. శ్రీవారి సేవ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి .శ్రీ స్వస్వరూపానందగిరి స్వామితిరుమల తరహాలో గోవిందనామ స్మరణను తిరుపతి, శ్రీనివాస మంగాపురం, తిరుచానూరు, రేణిగు ంట, చంద్రగిరి ప్రాంతాల్లో వినిపించాలి. శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ టీటీడీ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ద్రావిడ వేదాన్ని కూడా ప్రోత్సహించాలి. శ్రీ విశ్వయోగి విశ్వంజీ భారతదేశం త్వరలో ప్రపంచంలోనే శక్తివంతం అవుతుంది. తిరుమల నుంచి సనాతన ధర్మాన్ని ప్రపంచానికి టీటీడీ అందించాలి.

మళ్లీ సీఎంగా జగనన్నే లక్ష్యంగా

ఐటి విభాగం పనిచేయాలి

: తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : మళ్లీ సీఎం గా జగనన్నే లక్ష్యంగా ఐటి విభాగం పనిచేయాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తుమ్మలగుంటలో వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం పోస్టర్ ను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. పార్టీకి వెన్నుముక లాంటి వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం ఆర్మీ పార్టీ విజయానికి నిరంతరంగా కృషి చేయాలని మోహిత్ రెడ్డి కోరారు. మీకు ఏ అవసరం వున్నా.. నన్ను మీరు అడగవచ్చని, మీకు ఏ సమస్య వున్నా, నేను మీకు వున్నాను.. అని భరోసా ఇచ్చారు. అనంతరం అరగంట పాటు భవిష్యత్తు కార్యచరణ గురించి ఐటి విభాగ కమిటీ సభ్యులతో చర్చించారు. కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లా ఐటి విభాగ సభ్యులను ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఐటి విభాగ ప్రెసిడెంట్ రాచపల్లి మదన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దూది సుధీర్ (చింటు), సెక్రటరీ రెడ్డిచెర్ల నరేష్ బాబు, బెంగుళూరు ఐటి విభాగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజె డైరీలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్,ఎస్పీలు

విశాలాంధ్ర –చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ డైరీ–2024 ను కలెక్టర్ సగిలి షన్ మోహన్, ఎస్పి రిషాంత్ రెడ్డి లు ఆవిష్కరించారు. శనివారం చిత్తూరులోని కలెక్టరేట్ కార్యాలయంలో డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపుపై ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.లోకనాథన్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు. చిత్తూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ కలెక్టర్, ఎస్పీ తో ప్రస్తావించగా.. అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాత్రికేయుల సంక్షేమానికి ఇంటి స్థలాల మంజూరు జీవోను తీసుకురావడం అభినందనీయమన్నారు. వీలైనంత త్వరలోనే చిత్తూరు జిల్లాలో పాత్రికేయులు అందరికీ ఇంటి స్థలాలను ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పాత్రికేయులంతా ఐక్యంగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిడి పద్మజ, సీనియర్ పాత్రికేయులు సుభాష్ బాబు, మూర్తి , కార్యవర్గ సభ్యులు చంద్ర, పాత్రికెయులు వీర రాఘవులు నాయుడు, రమేష్ బాబు, జయ ప్రకాష్ నాయుడు, గజపతి, శివప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ క్షేత్రస్థాయిలో పక్కాగా చేయండి

విశాలాంధ్ర –చిత్తూరు : ఓటర్ల జాబితా సవరణ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేపట్టాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య ఏఈఆర్వో, కమిషనర్ అరుణ లు బిఎల్వోలను ఆదేశించారు. శనివారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో బీఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో, ఏఈఆర్వోలు మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఫారం 6, 7, 8, 8ఎ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ తప్పనిసరిగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ సందర్భంగా సంబంధిత దృవపత్రాలను కచ్చితంగా జత చేయాలన్నారు. సూపర్వైజర్ అధికారులు దరఖాస్తులను, జతచేసిన దృవపత్రాలను సక్రమంగా పరిశీలించి సంతకాలు చేయాలన్నారు. ప్రతి బిఎల్వో వారి పరిధిలోని ఓటర్ల జాబితాను క్షుణంగా పరిశీలించాలని.డోర్ నెంబర్లు లేకపోయినా, తప్పుగా నమోదైన సరిచేయాలన్నారు. సక్రమంగా లేని ఫోటోలను గుర్తించాలన్నారు. కొత్తగా ఓటర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో సీఎంఎం గోపి, సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134